నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
21 ఆగస్టు 2024
పేజీలు 8

# 08.

## ప్రధాని తొలగింపు

నైతిక ప్రమాణాలు పాటించలేదంటూ థాయ్‌లాండ్ రాజ్యాంగ కోర్ట్ ఆ దేశ ప్రధానిని పదవీచ్యుతిడిని చేసింది. ప్రధాని స్రెథా థావిసిన్ తన క్యాబినెట్‌లోకి పిచిత్‌ను మంత్రిగా నియమించారు. అతను 16 సంవత్సరాల కిందట అవినీతికి పాల్పడిన కేసులో ఆరు నెలలు జైలులో ఉన్నారు. అలాంటి వ్యక్తికి మంత్రి పదవి కట్టబెట్టడంపై ఆ దేశ రాజ్యాంగ కోర్ట్ తప్పు పట్టింది.



**ఐక్యరాజ్య సమితి ఒప్పందం**

- సైబర్ నేరాలను అరికట్టేందుకు ఉద్దేశించిన ఒప్పందానికి ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు తుది ఆమోదం తెలిపాయి. సైబర్ నేరాలను అరికట్టడంతో పాటు వీటిని నిరోధించేందుకు ఉద్దేశించిన తొలి ఒప్పందం ఇదే. ముఖ్యంగా మనీలాండరింగ్, బాలలపై లైంగిక వేధింపులు జరగకుండా అరికట్టేందుకు అంశాలను కూడా ఇందులో చేర్చారు. 40 దేశాలు సంతకం చేసిన తర్వాత ఈ ఒప్పందం అమల్లోకి వస్తుంది. సైబర్ నేరాలకు సంబంధించి ప్రస్తుతం బుడాపెస్ట్ ఒప్పందం మాత్రమే అమల్లో ఉంది.

**ప్రపంచ వాతావరణ సంస్థ**

- పోలార్ కపుల్డ్ అనాలసిస్ అండ్ ప్రిడిక్షన్ సర్వీస్ అనే కొత్త సేవను ప్రపంచ వాతావరణ సంస్థ ప్రవేశపెట్టింది. ధ్రువ ప్రాంతాలకు

## అంతర్జాతీయం

సంబంధించి విశ్లేషణ, అంచనా కోసం దీన్ని ఏర్పాటు చేశారు. ఆర్కిటిక్, అంటార్కిటిక్‌లో వాతావరణ, జల, మంచు, ఇతర రుతు సంబంధిత అంశాలను మరింత శాస్త్రీయంగా అంచనా వేసేందుకు ఉద్దేశించింది ఇది.

**జీ4**

- ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు భద్రతా మండలిలో సంస్కరణలు తప్పనిసరని జీ4 దేశాల కూటమి స్పష్టం చేసింది. భద్రతా మండలిలో నిర్వహించిన సమావేశంలో భారత్ తరఫున శాశ్వత ఉప ప్రతినిధిగా ఉన్న రవీంద్ర మాట్లాడారు. ప్రస్తుత భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాల జాబితాలో ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరేబియన్ దీవులకు చోటు లేదన్నారు. 'అంతర్జాతీయ శాంతి-భద్రత నిర్వహణ' అనే అంశంపై ఈ సమావేశాన్ని నిర్వహించారు. జీ4 కూటమిలో భారత్‌తో పాటు జపాన్, బ్రెజిల్, జర్మనీ ఉన్నాయి. ఇది 2005లో ఏర్పడింది. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందేందుకు ఈ కూటమిలోని దేశాలు పరస్పరం సహకరించుకుంటాయి.

**ప్రపంచ ఆరోగ్య సంస్థ**

- ఎం-పాక్స్ వైరస్ వేగంగా విస్తరిస్తుండటంతో ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. రెండేళ్ల వ్యవధిలో ఈ వైరస్ వల్ల ఈ తరహా ప్రకటన చేయడం ఇది రెండోసారి. ఆఫ్రికా ఖండంలోని డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వైరస్ కనిపించి, ఇతర దేశాలకు విస్తరించింది.

**ఉదర శక్తి**



- భారత్, మలేషియాలకు చెందిన వాయు దళాలు ఉదర శక్తి పేరుతో ఆగస్ట్ 5 నుంచి 9 వరకు విన్యాసాలు నిర్వహించాయి. మలేషియాలోని కౌంటస్‌లో ఇవి జరిగాయి.

**ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్**

- హిందూ మహా సముద్రంలోని మూడు అంతర్గత నిర్మాణాలకు చంద్రగుప్త మౌర్యుడు, అశోకుడు, కల్పతరు పేర్లను పెట్టారు. దీనికి ఇంటర్నేషనల్ హైడ్రోగ్రఫిక్ ఆర్గనైజేషన్, ఇంటర్ గవర్నమెంటల్ ఓషనోగ్రఫిక్ కమిషన్ ఆమోదం తెలిపింది. కొత్త పేర్లు- చంద్రగుప్త మౌర్య రిడ్జ్, అశోక సీమౌంట్, కల్పతరు రిడ్జ్. ఈ పేర్లను పెట్టాల్సిందిగా ప్రతిపాదించింది ఇంటర్నేషనల్ హైడ్రోగ్రఫిక్ ఆర్గనైజేషన్. దీన్ని 1921లో ఏర్పాటు చేశారు.

**మాల్దీవులతో ఒప్పందం**

- భారత విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ ఆగస్ట్ 9 నుంచి 11 వరకు మాల్దీవుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు రెండు దేశాల మధ్య కుదిరాయి. ఆ దేశానికి చెందిన 1000 మంది సివిల్ సర్వెంట్లకు శిక్షణ ఇవ్వనున్నారు. వీరి సామర్థ్యాన్ని పెంచనున్నారు. ఆరు హై ఇంపాక్ట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు.

**అమెరికా:** సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి భారత్, అమెరికా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఆయా సంస్థలు తయారు చేసే ఉత్పత్తులు వేగంగా మార్కెట్లో వాణిజ్యం జరిగేలా ప్రోత్సహించేందుకు సంబంధించిన నిర్ణయం ఇది. ముఖ్యంగా మహిళల నేతృత్వంలోని సంస్థల ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తారు.

## వార్తల్లో వ్యక్తులు

**పర్వతనేని హరీష్**




- న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత రాయబారిగా పర్వతనేని హరీష్ నియమితులయ్యారు. ఆయన 1990 క్యాడర్ ఐఎఫ్ఎస్ బ్యాచ్ అధికారి. ప్రస్తుతం ఆయన జర్మనీలో భారత రాయబారిగా ఉన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. అప్పట్లో బంగారు పతకాన్ని కూడా ఆయన సాధించారు.

**గోవింద్ మోహన్**

- కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా గోవింద్ మోహన్ నియమితులయ్యారు.

**ఫ్యుమియో కిషిద**

- సెప్టెంబర్‌లో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు జపాన్ ప్రధాన మంత్రి ఫ్యుమియో కిషిద ప్రకటించారు.

## జాతీయ వర్సిటీ ర్యాంకుల్లో తెలంగాణ సంస్థలు

- జాతీయ వర్సిటీల ర్యాంకుల్లో తెలంగాణలోని పలు విద్యా సంస్థలు చోటు దక్కించుకున్నాయి. అవి..

**అన్ని విద్యా సంస్థల విభాగంలో**

| విద్యా సంస్థ | ర్యాంక్ |
|---|---|
| ఐఐటీ హైదరాబాద్ | 12 |
| హెచ్‌సీయూ | 25 |
| ఎన్ఐటీ వరంగల్ | 53 |
| ఉస్మానియా యూనివర్సిటీ | 70 |
| **టాప్-100 విశ్వవిద్యాలయాలు** | |
| హెచ్‌సీయూ | 17 |

| విద్యా సంస్థ | ర్యాంక్ |
|---|---|
| ఉస్మానియా యూనివర్సిటీ | 43 |
| ట్రిపుల్ ఐటీ, గచ్చిబౌలి | 74 |
| **టాప్-100 ఇంజినీరింగ్ విద్యా సంస్థలు** | |
| ఐఐటీ హైదరాబాద్ | 9 |
| ఎన్ఐటీ, వరంగల్ | 21 |
| ట్రిపుల్ ఐటీ, హైదరాబాద్ | 47 |
| హెచ్‌సీయూ | 70 |

## తెలంగాణ

**విదేశీ పర్యటన**

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటించారు. అమెరికా రూ. 31,502 కోట్లు, దక్షిణ కొరియా రూ. 4500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. 25 సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులను పెట్టనున్నాయి.

**ఎమ్మెల్సీల నియామకం**

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై తెలంగాణ హైకోర్ట్ ఈ ఏడాది మార్చి 7న ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్ట్ స్టే విధించింది. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ 2023లో నాటి ప్రభుత్వం సిఫారసు చేయగా నాటి గవర్నర్ తిరస్కరించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరాం, అమిర్ అలీఖాన్ పేర్లను సూచించింది. ఈ సిఫారసును నిలిపివేస్తూ హైకోర్ట్ తీర్పు చెప్పింది. దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్ట్ స్టే విధించింది.

**భారతి**

- తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్/సిటిజన్ రిజిస్ట్రేషన్స్ డైరెక్టర్‌గా భారతి హొళికెరి నియమితులయ్యారు.

## రోజులు-ప్రాముఖ్యత

**ఆగస్ట్ 12**



- ఏటా ఆగస్ట్ 12న ప్రపంచ ఏనుగుల సంరక్షణ రోజుతో పాటు అంతర్జాతీయ యువత రోజుగా కూడా నిర్వహిస్తారు. ఏనుగుల పరిరక్షణకు భారత్‌లో 1992లో ఆపరేషన్ ఎలిఫెంట్‌ను ప్రారంభించారు. ఇది కేంద్ర ప్రాయోజిత పథకం.

**ఆగస్ట్ 10**

- ఏటా ఆగస్ట్ 10న ప్రపంచ సింహాల రోజుగా నిర్వహిస్తారు. దీని శాస్త్రీయ నామం పాంథెరా లియో. సింహాల పరిరక్షణ అవసరాన్ని తెలియజేసేందుకు 2013 నుంచి ఆగస్ట్ 10న సింహాల రోజుగా నిర్వహిస్తున్నారు.

**ఆగస్ట్ 9**



- ఏటా ఆగస్ట్ 9న గిరిజనుల రోజుగా నిర్వహిస్తారు. భారత్‌లో 705 గిరిజన సామాజిక వర్గాలున్నాయి. ఇందులో 75 వర్గాలను పీవీటీజీలుగా గుర్తించారు. అంటే పర్టిక్యులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్.

## జాతీయం

**రామ్‌సర్ సైట్లు**



- భారత్‌లో మరో మూడు చిత్తడి నేలలను రామ్‌సర్ సైట్ల జాబితాలో చేర్చారు. దీంతో భారత్‌లో వీటి సంఖ్య 85కు చేరింది. కొత్తగా చేరిన చిత్తడి నేలలు
- నంజరాయణ్ పక్షుల అభయారణ్యం-తమిళనాడు
- కజువెలి పక్షుల అభయారణ్యం-తమిళనాడు
- తవా రిజర్వాయర్- మధ్య ప్రదేశ్

**క్లీన్ ప్లాంట్ ప్రోగ్రాం**

- క్లీన్ ప్లాంట్ ప్రోగ్రాంను అమలు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. దేశంలో పండే ఫలాల నాణ్యత, ఉత్పాదకతను పెంచేందుకు ఇది ఉద్దేశించింది. అధిక నాణ్యతతో కూడిన వైరస్ లేని ముడి పదార్థాలను అందిస్తుంది. రైతుల దగ్గర నుంచి వినియోగదారుల వరకు అందరూ ఈ పథకంలో భాగంగా లబ్ధి పొందనున్నారు. దేశ వ్యాప్తంగా తొమ్మిది పళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కేంద్రం ఒక్కో ఫల రకానికి చెందినదిగా ఉండనుంది. ఆధునిక ప్రయోగశాలలను కూడా ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తారు.

**నమూనా సౌర గ్రామాలు**

- పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా మార్గదర్శకాలను పునరుత్పాదక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. దేశంలోని ప్రతి జిల్లాలో ఒక నమూనా సౌర గ్రామాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఆయా గ్రామాలు తమ విద్యుత్ అవసరాల కోసం స్వయం స్వావలంబనను సాధిస్తాయి. 5000 కంటే ఎక్కువ జనాభా కలిగిన నమూనా గ్రామాలకు గ్రాంట్‌గా కోటి రూపాయలు ఇవ్వనున్నారు.

**జీ-వన్ యోజన**

- ప్రధాన మంత్రి జీ-వన్ యోజన అమలును 2028-29 వరకు పొడిగించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. దేశంలో జీవ ఇంధన రంగాన్ని పెంచేందుకు ఉద్దేశించింది ఇది. బహుళ ప్రయోజనాల కోసం దీన్ని ప్రారంభించారు. పంట వృథాతో జీవ ఇంధనాన్ని తయారు చేస్తారు. కాబట్టి రైతులకు ఆదాయన్ని సమకూరుస్తుంది. శక్తి రంగానికి సంబంధించి భారత్ స్వయం స్వావలంబన సాధించేందుకు కూడా ఉపయోగపడుతుంది. 2070 నాటికి కార్బన్ తటస్థత సాధించాలన్న భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

**నాగాలాండ్**

- మౌలిక సదుపాయాలకు బీమా కల్పించేందుకు నాగాలాండ్ ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. విపత్తుల సమయంలో ముఖ్యమైన మౌలిక సదుపాయలు విధ్వంసమైతే తీవ్ర స్థాయిలో ఆర్థిక నష్టం సంభవిస్తుంది. ఇందుకు డిజాస్టర్ రిస్క్ ట్రాన్స్‌ఫర్ పారామెట్రిక్ ఇన్సూరెన్స్ సొల్యూషన్‌ను అమల్లోకి తెచ్చింది. ఈ తరహా బీమా సదుపాయాన్ని పొందిన భారతదేశ తొలి రాష్ట్రం ఇదే.

**అన్నపూర్తి**



- భారతదేశంలో తొలిసారి 24/7 పద్ధతిలో ధాన్యాల ఏటీఎంను ప్రారంభించారు. దీనికి అన్నపూర్తి అని పేరు పెట్టారు. జాతీయ ఆహార భద్రతా చట్టంలో భాగంగా ఉండే లబ్ధిదారులు వీటిలో మంచి ధాన్యాన్ని స్వీకరించవచ్చు. పూర్తిగా భారత్‌లోనే తయారు చేసిన యంత్రం ఇది. పథకంలో భాగంగా ఇవ్వాల్సిన బియ్యం, గోధుమలు, తృణ ధాన్యాలను మాత్రమే ఈ ఏటీఎంల నుంచి స్వీకరించేందుకు వీలుంటుంది.

**న్యాప్‌కిన్స్‌కు నగదు**

- పాఠశాలలకు వెళ్లే బాలికలకు న్యాప్‌కిన్స్ కొనుక్కునేందుకు రూ.300 నగదు ఇవ్వాలని మధ్య ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తరహా పథకాన్ని దేశంలో అమలు చేయనున్న తొలి రాష్ట్రం ఇదే. ఆయా బాలికల అకౌంట్‌లో ఏటా రూ.300 వరకు ప్రభుత్వమే జమ చేస్తుంది. రాష్ట్రంలో 19 లక్షల మంది బాలికలు ఈ పథకం ద్వారా ప్రయోజనాన్ని పొందనున్నారు.

**పథకాల పరిశీలన**

- కేంద్ర ప్రాయోజిత పథకాలను పునఃపరిశీలించాలని నీతి ఆయోగ్ నిర్ణయించింది. ఈ బాధ్యతను మూల్యాంకన-పర్యవేక్షణ కార్యాలయానికి అప్పగించింది. ఇందుకు కేంద్ర ప్రాయోజిత పథకాలను వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, మహిళ, శిశు సంక్షేమం, విద్య ఇలా తొమ్మిది భాగాలుగా వర్గీకరించారు. అన్నీ కలిపి ప్రస్తుతం 75 కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలవుతున్నాయి. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకాల అమలుకు మొత్తం వ్యయంలో 10.4% కేటాయించారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

